

# సుడిగుండం

సడ్లపల్లె చిదంబర రెడ్డి

పాతాళం నుండి ఎగబీకే బోరింగు నీళ్లతో నరిగ్గా వదునంటక లివర్ జబ్బున్న బిడ్డలా ఎలుక చెవులంత ఆకుల్తో నేల కంటుకున్న మల్బరీ తోట అనుకోకుండా అకాలంలో వానలు వడివడటంతోనే కేకలేసుకొని పెరగసాగింది.

గొర్రె బలిస్తే గొల్లోనికి లాభమయినట్లే వంట బలిస్తే రైతుకు సంబరం కావాలిగాని - నిలువెత్తు పెరుగుతున్న మల్బరీ తోటను చూస్తున్న గంగిరెడ్డి మనస్సు మాత్రం చలించిపోతోంది.

ఎందుకంటే - ఏదో రోగ మంటూ ఎక్కడా వట్టుగ్రుడ్లు దొరకడంలేదు. ప్రభుత్వ గ్రెయినేజీల్లోని గ్రుడ్లు బడా ఆసాములకేగాని తమ బోట్లకు కాదు. కర్ణాటక నుండి ప్రైవేటు వ్యక్తులు తెచ్చి అక్క డమ్ముతున్నారు, ఇక్క డమ్ముతున్నారు అనడమేకాని వది రోజులుగా హిందూపురానికి పోని దినమంటూ లేదు. నిరాశగా తిరిగి రావడమే!

ఇంకా ఆలస్యమైతే ఆకు పండబారి రాలిపోతుంది. హిందూపురంలో దొరక్కపోతే కర్ణాటకలోని శిడ్లఘట్ట కయినా పోయి తేవాలని ఆ రోజు రాత్రి నిర్ణయించుకున్నాడు గంగిరెడ్డి.

పేడ దిబ్బకు మోసి, పశువుల మేత వేసి పనులన్నీ ముగించే సరికి ఏడు గంటలయ్యింది. అప్పటికే ఎండ బాగా కాస్తా ఉంది. రాత్రి మిగిలిపోయిన సద్ది సంగటి తిని, మాసిన తలను చేత్తో దులుపుకొని, నెత్తి మీద ఆముదం రాసుకొని, అదే చేత్తోనే దువ్వెన మాదిరి వెంట్రుకలు వెనక్కు దువ్వుకొని తువ్వాల్తో ముఖం తుడుచుకుని ఒక బ్యాగు మడిచి జేబులో పెట్టుకొని, వాకిలి వెనకా లున్న చెప్పు లేసుకోబోయాడు.

రాయలసీమ రైతు కష్టాని కందని ప్రతిఫలమల్లే కుడికాలి చెప్పు కాలి వెంట రాలేదు. వారం రోజులయ్యింది అది తెగిపోయి; ఊడిన మేకులు కొట్టిద్దామంటే టౌన్లో కనీసం రెండ్రూపాయ లవుతుంది. అదే రెండ్రూపాయలుంటే ఎండపొద్దులో ఇన్ని నీళ్లు తాగి కాఫీ అయినా నోట్లో పోసుకోవచ్చు. ఓ పావలా ఇచ్చి మేకులు తెచ్చుకొని తనే రిపేరీ చేసుకుందా మనుకున్నాడు గాని తలలో ఆలోచనల పురుగులు తొలుస్తుంటే మరిచిపోతున్నాడు. అదే విషయాన్ని మరలా గుర్తు చేసుకొని వట్టి కాళ్లతోనే బయల్దేరాడు.

గంగిరెడ్డి ఊర్నుండి హిందూపురానికి బస్సుంది. రెండు రూపాయల టిక్కెట్టుతో వది నిముషాల ప్రయాణం. బస్సు కోసం రెండు రూపాయలు జల్సా చేస్తే గ్రుడ్లు రేట్లు ఎట్లా మండిపోతున్నాయో? అసలే అకాలంలో వానలు వచ్చి అందరికీ అవసర మొచ్చింది అని అనుకొంటూ జేబులోని నోట్లను తడుముకొంటూ కాళ్లీడుస్తూ నడుస్తున్నాడు.

"ఏం పెద్దన్నా [పెదనాన్నా] పొద్దున్నే ఎల్లార్తివి" అన్న మాటలు వినబడి ఈ లోకంలో కొచ్చాడు.

నారాయణ మోపెడ్‌పై టౌను కెళ్తూ గంగిరెడ్డిని కూడా కూర్చోమన్నాడు. గంగిరెడ్డి కూర్చున్నాడు. బండి ముందుకు సాగింది.

నారాయణ అంటే గంగిరెడ్డికి చాలా ప్రేమ. అవసరాలకు ఆదుకొంటాడనే కాదు. అతని తండ్రి మద్దిలేటి గంగిరెడ్డి వయస్సు వాడే. గంగిరెడ్డి దగ్గరే సేద్యం పనులు చేసేవాడుకాని కూలీ డబ్బు లేనాడూ ఇంట్లో ఇచ్చేవాడు కాదు. సాయంత్రమౌతూనే తప్పతాగేవాడు.

అందుకే మద్దిలేటి బుద్ధులు నారాయణకు రాకూడదని గంగిరెడ్డి తన కొడుకు రామిరెడ్డితోపాటు వీధి బడిలో చదివించేవాడు. నారాయణ ఏడో తరగతిలో ఉండగానే కల్తీ కల్లు తాగి మద్దిలేటి మరణించాడు.

మరల గంగిరెడ్డి ఎంత చెప్పినా వినకుండా "తను చదివి ఏ రాజ్యాలేలల్ల, తల్లికి, చెల్లికి ఇంత గంజి పోస్తే చాలు" అంటూ నారాయణ బడిమాని నూలు మిల్లులో దినకూలీగా చేరాడు.

సెంటు నేల లేకపోయినా ఆ మిల్లులోనే పర్మనెంట్ అయిపోయి చెల్లికి పెళ్లి చేసి ఇల్లు కట్టుకున్నాడు. తనూ పెళ్లాడి, కలిగిన ఇద్దరు పిల్లల్నూ కాన్వెంటులో చదివిస్తూ కడుపులోని చల్ల కదలకుండ బ్రతుకుతున్నాడు.

అదే వయస్సున్న గంగిరెడ్డి కొడుకు మాత్రం

ఏదో సాధించాలని బి.ఏ. దాకా చదివాడు. దాంతో ఉద్యోగం రాదని బి.ఇడి., చేశాడు. ఉద్యోగాల వేటలోనే నగం వయస్సయిపోయినా అతీగతీ లేదు? పైగా వదివే లిచ్చుకోనుంటే ఎప్పుడో జిల్లా వరిషత్‌లో సెలెక్టయి ఉండేవాడినని తండ్రి నెప్పుడూ దెప్పుతుంటాడు.

పెద్దకూతురికి పెళ్లయి రెండేళ్లయింది. అల్లుడు సేద్యగాడయినా కలవారు సృష్టించిన కట్నం అంటు రోగానికి తా నేమీ తక్కువ కానంటూ ఇచ్చింది చాలక బంగారం గొలుసూ, గడియారమూ తెచ్చేదాకా రానవనరంలేదంటూ తిప్పి వంపాడు. రెండో కూతురు ఎదిగి ఎద మీద కుంపటై కూర్చుంది.

వట్టుగూళ్ల రేట్లు బాగున్నాయనడమే కాని అవ్వ వడికిందానికి తాతయ్య జంధ్యానికీ నరిపోయిందన్నట్లు నీళ్లు కట్టెలు తప్ప వ్రాతిదీ కొనాల వెయ్యి రూపాయ లిచ్చినా మూట బియ్యం, మూట రాగులు రావు - ఇలా బ్రతికే గంగిరెడ్డి, నారాయణ కనబడినప్పు డల్లా ఎంత పూర్వజన్మ పుణ్యం చేసి పుట్టాడో కదా అని సంతోషిస్తాడు కాని; పెన్నేటి గట్టులో మేక మెడచన్నులాంటి భూమి లేకుంటే తన కొడుక్కూడా చదువుకునే దుస్థితికి దూరమై నారాయణలాగా హాయిగా నగం జీవితం అనుభవించేవాడని తెలుసుకోలేకపోతున్నాడు. ఎప్పుడూ గానుగెద్దు బాటలాగా తన ఆలోచనలన్నీ సేద్యం చుట్టూనే తిప్పుతుంటాడు !

*** *** ***

నారాయణ బండి తెచ్చి ఒక హెూటలు ముందాపాడు. గంగిరెడ్డి వద్దంటున్నా వినకుండా టిఫిన్ ఆర్డ రిచ్చి బిల్లు తనే చెల్లించాడు. ఇద్దరూ బయటి కొచ్చారు.

"కూచో పెద్దన్నా బట్టల బజార్లో వనుంది. అక్కడ దిగి పోదువుగాని" అంటూ బండి స్టార్ట్ చేశాడు నారాయణ.

బండి ఎక్కబోయిన గంగిరెడ్డి 'బట్టల బజారు' అంటూనే ఉలిక్కివడి దిగేసి "వద్దులే నా కీ నందులో వనుందం"టూ ముందుకు సాగిపోయాడు.

బట్టల బజార్లో పెద్దకూతురి పెళ్లికని తెచ్చిన బట్టల అప్పు అయిదు వేలూ ఇంకా తీర్చలేదు మరి! రెండు లక్షల విలువ చేసే అయిదెకరాల ఆస్తి ఉండి, దేశానికి వెన్నెముక అనే బిరుదు ఉండి ఒక బట్టల కొట్టు ముందు ధైర్యంగా పోలేక దొంగలా నందుల్లో తిరగాల్సిన దుస్థితికి రాయలసీమ రైతే మచ్చుతునక మరి!

టౌనంతా తిరిగినా ఎక్కడా వట్టుగ్రుడ్లు దొరకలేదు గంగిరెడ్డికి. చివరికి మండీ బజార్లో దొరుకుతాయని ఎవరో చెబితే అక్కడి కెళ్లాడు. "ఇక్కడ వట్టు గ్రుడ్లు దొరుకును" అన్న బోర్డు కనబడిందిగాని వాకిలికి బీగం వేసి ఉంది. నిరాసక్తంగా కాళ్లు పిసుక్కొంటూ అక్కడే కూలబడ్డాడు.

"మన పెళ్లి కొడుక్కు వాళ్లంతకట్నమూ, బంగారూ ఇచ్చే తవడ వది వేల్రూపాయల మేలు చీరయినా పెండ్లికూతురికి పెట్టకపోతే ఎట్లప్పా? అది కూడా మనింటికి వచ్చేదే గదా?" అని మాట్లాడుకొంటూ నారాయణశెట్టి, రామయ్య అటుగా వస్తూ గంగిరెడ్డిని గమనించారు.

"ఏం రెడ్డీ ఈడ కూకొంటివి" అంటూ వలకరించారు. వారు గంగిరెడ్డికి మాజీ షావుకార్లు.

## కపోతాలు వార్తాహరులు

మనం నిత్యం రాసే ఉత్తరాలను ఒకప్పుడు పావురాలు చేరవేసేవి. ప్రస్తుతం మన దేశంలో పోలీసు శాఖలో పావురాల ద్వారా ఉత్తరాలు అందచేస్తున్నామని టివిలో ప్రసారమవుతున్న 'సురభి' కార్యక్రమంలో ప్రముఖంగా చూపించారు. అస లా పావురాలు ఉత్తరాలు చేరవేయడం ఎప్పుడు ప్రారంభమయిందో తెలుసా?

క్రీస్తుపూర్వం 3000 సంవత్సరాల క్రితమే జాబులు చేరవేయడానికి పావురాలను ఉపయోగించినట్లు తెలుస్తున్నది. ఒలింపిక్ క్రీడల విజేతలనుగూర్చిన సమాచారాల నందించడానికి గ్రీకులు 1500 సంవత్సరంలో వీటిని ఉపయోగించారు. 13వ శతాబ్దంలో ఈజిప్టులో మొదటి బాబర్స్ పాలన కాలంలో రాజుకు ఆయన సిబ్బందికి మధ్య సమాచారాల నందించడానికి పావురాలు ఉపయోగపడ్డాయి.

సాధారణంగా మానవమాత్రులు చొరకూడని ప్రాంతాలలోనికి వార్తలు పంపడానికి పావురాలను ఉపయోగిస్తారు. వీటిని కొన్ని వర్గాలుగా విభజించారు. ప్రతి పావురం కాలికిగాని, ముక్కుకుగాను సుల్తానుగారి ప్రత్యేక గుర్తు ఉంచేవారు. అవి తీసుకొనిపోయే జాబులకు ప్రత్యేక కాగితాన్ని ఉపయోగించేవారు. దుర్వార్తలను చేరవేసే పక్షులకు నలుపు రంగును పూసేవారు. శుభవార్తలను అందించే పక్షులకు సుగంధ పరిమళాన్ని పూసేవారు.

ప్రపంచంలో మొదటిసారిగా న్యూజీలాండ్ 1898వ సంవత్సరంలో పావురాల తపాలా స్టాంపును విడుదల చేసింది. మొదట ఆ స్టాంపుల ఖరీదు ఎక్కువగా ఉండేది. ఆ పద్ధతి ప్రజాదరణ పొంది, ఎక్కువ మంది వానిని ఉపయోగించడంచేత స్టాంపుల ధరను సగానికి తగ్గించారు.

మొదటిసారిగా 18—2—1911న ఆకాశమార్గాన తపాలా పంపడాన్ని ప్రవేశపెట్టారు. ఈ ప్రథమ ప్రయత్నంలో అలహాబాదు నుంచి నైనీకి విమానంలో జాబులు తీసుకెళ్లారు. తపాల చరిత్రలో ఇదొక ముఖ్య సంఘటన. దీని 20వ వార్షికోత్సవ సందర్భంగా 1931వ సంవత్సరం ఫిబ్రవరి 18వ తేదీన "కలకత్తా హెమింగ్ పిజియన్ క్లబ్" 42 పావురాలను అస్సన్‌సోల్ నుంచి కలకత్తాకు వదిలారు. ఈ రెండు ప్రదేశాల మధ్య దూరం 132 మైళ్లు. దాదాపు 3 గంటల కాలంలో అవి గమ్యాన్ని చేరాయి.

భారత ప్రథమ పావురాల కవరు అని ఎరుపురంగుతో ముద్రించి ప్రత్యేక కవర్లో పెట్టి అవి ఎవరికి ఉద్దేశించబడ్డవో వారికి మామూలు తపాలాలో పంపారు. ఇదే విధంగా 1931లో హజారిబాగ్ నుంచి కలకత్తాకు, 1941లో కళ్యాణి నుండి బొంబాయికి ఈ విధంగా పావురాల కవర్లను విడుదల చేశారు.

6—12—1974న భారత వాయు తపాలా సంఘం వారు విడుదల చేసిన కవర్ కలకత్తాలోని రాజ్‌భవన్ నుంచి అమేథి బజారు పోస్టాఫీసు దాకా పావురాలు తీసుకుపోయాయి.

ఇటీవల 'ప్రేమ పావురాలు' సినిమా విడుదలై హిట్ అయిన విషయం మనకందరికి తెలిసిందే. అందులో కూడా హీరోహీరోయిన్‌ల మధ్య ఉత్తరాలను అందజేయడంలో



పావురమే ప్రముఖ పాత్ర వహించింది.

స్టాంపుల సేకరణలో రాజమండ్రి మహిళ లయనెస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి కొండా లక్ష్మిరాజేష్ గత రెండు దశాబ్దాల కాలంగా చేస్తున్న కృషి ఫలితంగా నేటికి అయిదున్నర లక్షల స్టాంపులు సేకరించారు. అందులో ఈ పావురం స్టాంపు ఒకటి.

సేకరణ: యాతగిరి తుంగమణి (రాజమండ్రి)



## బాలీవుడ్ బాణీ

### మరో ఆంగ్లచిత్రం

జూలియా రాబర్ట్స్ తీసిన హాలీవుడ్ సినిమా 'స్లీపింగ్ విత్ ద ఎనిమీ" ఆధారంగా హిందీలో ఒక సినిమా నిర్మిస్తున్నారు. ఇందులో హీరో రిషీకపూర్. హీరోయిన్లు మాధురీదీక్షిత్, జూహీచావ్లా. హీరోను వలలో వేసుకోవడానికి హీరోయిన్లు పడరానిపాట్లు పడటం సినిమాలో మూలకథ అని చెప్పాలి. రిషీతో వీరిద్దరూ ఇప్పటికే వేర్వేరుగా నటించినా కలసి నటించడం ఇదే మొదటిసారి. సరే బొద్దు హీరోకు జూహీ అంటే ముద్దు అనేది చాలా మందికి తెలిసిందే. సినిమాలో ఎవరు ఎవరిని గెలుస్తారో వేచి చూడాల్సిందే !

మసూద్ అన్సారి

"రేవం గుడ్లు కావల్సింటే ఇట్లే వొస్తి నన్నా" అన్నాడు గంగిరెడ్డి.

"కాలం మీ రైతుల్దేనప్పా? యాదానికి రేటు బాగుంటే ఆ వంట లేస్తారు. అందరికీ కావాల్సిన చెరకు వంట మానేస్తిరి నోట్లు నంపాదించే రేవం చెట్లు వేస్తిరి" అని నవ్వుకొంటూ ముందుకు సాగిపోయాయి.

ఆ నవ్వులో "నువ్వు ఏ వంట వేసినా దళారీల్ని బ్రతికించడానికే" అన్న హేళన గంగిరెడ్డికి అర్థం కాలేదు గాని గతంలోని చెరగ్గానుగలు మాత్రం గుర్తుకొచ్చాయి

అప్పుడు కర్ణాటకలో పెన్నా నదికి చెరువు లడ్డు లేవు. నది కొండల్లో బాగా వదును వాన వడితే చాలు ఏరు పొంగుకు వచ్చేది. బావుల్లో నీరు తాండవమాడేది. ఎక్కడ చూసినా చెరకు తోటలు వెదురు పొదల్లా పెరిగేవి.

నంవత్సరం పొడుగునా తోటల పెంవకంలో లేని బాధలన్నీ నెల రోజుల బెల్లం గానుగలో వడ్డం అటుంచి ఏ రోజు కా రోజు బెల్లం మండీలకు తోలాలి. శుక్రవారం, మంగళవారం జరిగే మార్కెట్లులో వారు పాడే వేలం పాటకు గాని, వునాదికి తేలిన రాళ్ల లాంటి వాటితో వారు వేసే తూకానికిగాని ఎదురులేదు. రైతులు నూరు మణువులను కొన్నది అక్కడ ఎనభై మణువులైతే అదృష్టం.

రైతులు అవసరాలకు తీనుకొన్న డబ్బుకు ఆ రోజు నుండే వడ్డీ గడతారు గాని, వారి బెల్లం అమ్మిన లెక్కలు తెల్చేది మరో ఆర్నెల్లకో నంవత్సరానికో. అంతదాకా రైతులు తమ డబ్బుకు తామే వడ్డీ చెల్లించుకోవాల!

లెక్కలు తేల్చిన రోజు కమీషను, వడ్డీలు పోను చేతికి వచ్చేది డబ్బు కాదు గాని నంతకం చేయడానికి ప్రాంనరీ నోటు?

'పావం పుణ్యం దేవుడే చూనుకుంటాడు. ఒకర్ని మోనం చేసిన వాడే నాడూ బాగువడడు' అనే చచ్చు వేదాంతంతో అనహాయులై ఏళ్ల తరబడి వల్లె రైతులు తమ రక్తాన్నే వందల బస్తాల బెల్లంగా మార్చి టౌనుకు తోలారుకాని ఏ ఒక్కరైతూ మట్టి మిద్దెను పీకి సిమెంటుతో కట్టుకోలేదు. ఏ ఒక్క కొడుకునూ చదివించి ఉద్యోగస్తుణ్ణి చెయ్యలేదు. తులం బంగారం కొనలేదు. రాగి నంగటికేగాని కనీనం అన్నం మెతుకులకైనా నోచుకోలేదు.

వ్రత్తి రైతుల్లా విషం తాగే తెగింపు చేయలేదుగాని చాలా మంది అప్పు లెక్కువై ఆస్తు లమ్ముకున్నారు.

రైతుల శ్రమ దోపిడీకి వ్రతీకలుగా అంతస్తుల భవనాలు, ఫర్లాంగుల పొడవున్న బంగళాల్లాంటి మండీలు, మెడలు మోయలేని కేజీల కొద్దీ బంగారూ, హిందువురానికి చేరి మండల యజమానులకు డబ్బు అజీర్తి వట్టే స్థితిలో వ్రభుత్వం మార్కెట్టు యార్డు, చక్కెర ఫ్యాక్టరీ తెచ్చిందిగాని ఏమిటి వ్రయోజనం!

ఈ ధనలక్ష్మికీ, వానదేవుడికీ ఏదో లంకె లాంటిదుంది డబ్బున్న వాడికి డబ్బు చేరకపోయేనరికి వానలు రైతులపై వగబట్టి కురియడమే మానేశాయి?

నర్పంలా కదిలే పెన్నేరు చరిత్రగా మిగిలింది. నర్పం వదిలిన కుబునం లాంటి ఇసుక దిబ్బలే వ్రస్తుత మైనాయి.

భూగోళం అవతలి అంచు నుండి వచ్చినట్టున్న బోరింగుల్లో వచ్చే కాస్త కూస్త నీళ్లకు మల్బరీ వంటలే ఆధారమైనాయి.

చాలా మంది రైతుల్లా గంగిరెడ్డి కూడా గొర్రె మనస్తత్వం కలవాడే కాబట్టి వ్యాపారస్తుల దోపిడీలు గుర్తుకురాలేదు కాని అప్పటి చెరకు తోటల వల్ల మిగిలిన అప్పులు, పోగొట్టుకున్న ఆస్తులు గుర్తుకు వచ్చి నిట్టూర్చాడు.

అంతలో -

"ఏం రెడ్డీ రేవం మట్టి [గ్రుడ్లు] కావాల్నా" అన్న మాటలు చెవులకు అమృతంలా తోచాయి. ఆ భావాన్ని బయటికి వ్యక్తం కానీక "కావల్లప్పా అయితే మంధ్యావూరు ?" అన్నాడు.

"నా దీడే గోరీబిదనూ రన్నా ఎవరో షావుకారి జబితే రాంనగర్ నుండి తెప్పిస్తి. తీరా తెస్తే అయప్పేమో వొద్దంటుండాడు" అన్నాడు ఆసామి.

"అయితే రేటెంతో చెవ్పన్నా నా కో మునూ్నరు గుడ్లు కావల్ల" అన్నాడు గంగిరెడ్డి.

"నా తావ అయినూరు గుడ్డుంది అంత గావాలంటే' ఇస్తాగ్ని మిగిల్న ఇనూ్నరుకూ ఎవర్నొదుక్కబోదు" అన్నాడు అసామి.

'గుడ్లే చిక్కల్లేదని ఊర్లంతా బలవం గట్టుకుతిరుగుతూ ఉంటే సేతులుమీ దెత్తుకుబోరా' అని తనలో తనే అనుకొని "అంతా నేనే తీస్కొంటాను రేటెంతో సెప్పన్నా" అన్నాడు గంగిరెడ్డి.

"సెప్పేదేముందప్పా అయినూర్రూపాయల్తో అంతా కొంటా ఉండ్లేదా" అన్నాడు ఆసామి.

అయిదు నూరంటూనే గంగిరెడ్డి గుండెలో రాయివడ్డట్లయింది.

"ఏమన్నా అంత సెప్తావు గవర్నెంటాఫీసులో ఇనూ్నర్రూపాయలే గదా?" అన్నాడు గంగిరెడ్డి.

"అక్కడినూ్నర్కే ఊరికే ఇస్తారో నా కెందుకన్నా నా గుడ్లు మాత్రం ఐనూరుకు పైసా తగ్గించేదిలేదు" అని ఖచ్చితంగా చెప్పాడు అసామి.

హరిశ్చంద్రునకు నిజం వలికే అవసరముందని తెలిసి ఆలిని అమ్ముకొని కాటికావర్ని చేసే వరకూ నక్షత్రకుడు వదలనట్టు - రైతుకు అవసరముందని తెలియాలిగాని వాన్ని ఎంతగా దోచాలో అంతగా అవకాశమున్న వ్యవస్థ గదా మనది?!

అందుకే గంగిరెడ్డి మరల ఆడిన బేరమంతా దాహాన్ని పెంచిందిగాని ఒక్క రూపాయను కూడా తగ్గించలేకపోయింది.

'తన దగ్గర వెయ్యి రూపాయలు మాత్రమే ఉంది. మిగిలిన దెక్కడ తెచ్చేది' అనుకొంటూ దిక్కులు చూచేటంతలో నారాయణ మోపెడ్‌పై అటుగా వచ్చాడు.

అతన్తో డబ్బు విషయమై చెబితే, తన దగ్గరంత డబ్బులేదని ఎవరి దగ్గరయినా తెస్తానని పోయాడు.

"రేటు జూస్తె అట్ల దారం గట్టుకున్నావు గుడ్డెట్ల ఉందో చూవనేలేదు" అన్నాడు గంగిరెడ్డి ఆసామితో.

"ఈ ఎండలో దాస్తె బ్రతకాల్నా బలాల్నా ముందు దుడ్లు తేనీ అంతలో బ్యాగు తడువుకురాపో" అన్నాడు అసామి.

గంగిరెడ్డి సంచి తడువుకు వచ్చేనరికి నారాయణ వచ్చాడు. అతడు డబ్బు తెచ్చాడని తెలున్తూనే గంగిరెడ్డి కళ్లలో మెరుపు మెరిసింది.

"ఇంక ఏదన్నా గుడ్డెక్కడుందో" ఇస్తువు అన్నాడు.

"ఈడే నిలబడండి తెస్తాను" అంటూ బ్యాగు తీనుకెళ్లిన ఆసామి వది నిముషాల్లో గ్రుడ్లు తెచ్చాడు. గంగిరెడ్డి, నారాయణ వాటిని బాగా వరీక్షించారు. వ్రభుత్వ గ్రయినేజీ గ్రుడ్ల కన్న బాగా దట్టంగా ఉన్నాయి. లెక్కబెట్టుకొని బ్యాగందుకొని రెండు వేలా అయిదు వందలు డబ్బు చెల్లించారు. ఇద్దరూ బండిలోనే ఊరికి తిరుగు

ముఖం పట్టారు.

బ్యాగులో పట్టు గ్రుడ్లున్న గంగిరెడ్డి ఆలోచనల కంతులేదు. 'ఇన్నూరెవరికైనా అమ్మేసి మున్నూరు మేపితే ఎంత లేదన్నా నూరు కేజీల గూళ్లవుతాయి. ఇప్పుడున్న రేటు నూటా యాభైతోనే లెక్కేస్తే పదైదు వేలొస్తుంది. బట్ట లప్పు తీర్చేసి, కూతుర్ని అత్తింటికి పంపొచ్చు' అని లెక్కలు గడుతున్నాడు.

కంటి పాపలకన్న జాగ్రత్తగా తెచ్చిన గ్రుడ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాండులో ఉంచి పక్కింటి సిద్ధారెడ్డిని పిలిచాడు, ఇన్నూరు గ్రుడ్లు తీసుకొంటాడేమో అని.

సిద్ధారెడ్డి లౌక్యం తెలిసిన రైతు. అందరితోపాటు సేద్యం చేసినా దాన్ని మాత్రమే నమ్ముకోడు. పల్లెల్లో పాళ్లేళ్లు ఎనుములు కొని టౌన్లో మారుబేరం చేస్తుంటాడు.

పట్టుగూళ్ల రేట్లుబాగున్నాయని కొన్నాళ్లు పురుగులు పెంచాడు. వాటి వాసన పడక అలర్జీ అయి ఇంట్లో చాలా మంది ఆస్పత్రిపాలయ్యారు. మరి కొన్నాళ్లు కూలి మనుమ్యల్ని పెట్టి బయట కొట్టంలో పెంచాడు. కూలి మనిషికి అరు నూర్లన్నమాటే గాని మూడు పూట్ల అన్నం, సిగరెట్లు, కాఫీలు, వక్కాకు, సినిమాలు అన్నీ లెక్కగడితే నెలకు పదైదు నూర్లయ్యింది. తోట కేసిన ఎరువులు, కరెంటు చార్జీలు, చంద్రికల బాడుగలు, మందులు అన్నీ మినహాయిస్తే యాభై వేలువిలువ చేసే ఎకరంభూమిపై వడ్డీ కథ దేవుడెరుగు కనీసం రాత్రింబవళ్లు తోటకు నీరు కట్టిన కూలి కూడా గిట్టుబాటయ్యే రకంగా కనబడలేదు. కొంపదీసి పురుగులకు రోగం దాపురిస్తే కష్టానికి మిగిలేది కన్నీళ్లే!

అందుకే సిద్ధారెడ్డి సాధ్యమైనంతవరకు పురుగులు మేపడు. "నా చాత కాదప్పా" అనే సాకుతో ఆకునే ఎవరికయినా అమ్ముతుంటాడు.

ఎక్కడా దొరకని గ్రుడ్లు తెచ్చి గంగిరెడ్డి ఇస్తానన్నప్పుడు కూడా సిద్ధారెడ్డి ఆశపడలేదు. "కానా అప్పుల్తో అగసాట్లు పడ్తాండావు. నా ఆకు కూడా తీసుకొని మేపుకొన్నా బిడ్డుండో ఓడు నీ పన్నా బతుక్కి" అన్నాడు.

గంగిరెడ్డి ఆనందానికి అంతులేకుండాపోయింది. అప్పటికప్పుడే బేరం చేశాడు. మధ్యవర్తులు నాలుగు వేలకు ఆకు ధర తెంచి అడ్వాన్సుగా వెయ్యి రూపాయ లిచ్చేటట్లు మాట్లాడారు.

గంగిరెడ్డి ఎవరికాళ్లో పట్టి అయిదు రూపాయల వడ్డీతో వెయ్యి రూపాయలు తెచ్చి ఇచ్చాడు.

గంగిరెడ్డి గ్రుడ్లు తెచ్చాడని తెలుస్తూనే తొలి కాన్పు బిడ్డను చూడ్డానికి అమ్మలక్కలు వచ్చినట్లు రైతులంతా రాసాగారు.

"మంచి టయ్యిలో ఎంత గుడ్లు సిక్కిందప్పా అదురుష్టం బాగున్నట్లుంది. దేవుడు కన్ను దెరిస్తే ఈ దఫాతో నీ అప్పులన్నీ తీరతాయ్" అంటూ ఎవరికితోచిన మాటలు వారనిపోతున్నారు.

ఈ పరామర్శలతోనే వారం గడిచింది. ఇంట్లో అందరికీ రాత్రింబవళ్లు వెదురు తట్టల్లోని గ్రుడ్లు చూడ్డమే పనయ్యిందిగాని కంటినిండా నిద్ర కరువైంది.

"కునుకు తీస్తే గ్రుడ్లు నలుపు తిరిగి పురుగులు బైటికి వచ్చినట్లు కలలు. కళ్లు తెరిస్తే తెల్లగా వెక్కిరిస్తూ బల్లి గుడ్ల లాంటి కుప్పలు!! పది రోజులయినా ఎందుకు పగల్లేదో అర్థంకాక త్వరగా పగలాలని దేవుడికి టెంకాయలు కొట్టారు. ముడుపులు కట్టుకున్నారు. మంత్రజలం తెచ్చి ఇల్లంతా చల్లారు. అయినా లాభం లేకపోయేసరికి సిరికల్చర్ డిపార్టుమెంటు నుండి ఫోర్‌మాన్ అటుగా వస్తే అతనికి చూపారు.

అతను వాటిని చూస్తూనే పెదవి విరిచాడు. "ఇవి పట్టుగ్రుడ్లు కావు. బంక వేసి పేపరుపై అతికించిన గసగసాలు" అన్న పిడుగులాంటి వార్త చెప్పాడు.

గంగిరెడ్డి నవనాడుల్లో రక్తం ఆగినట్లయింది. నాలుక పిడుచగట్టుకుపోయింది. గోడ కానుకు నిలబడ్డవాడు అట్లాగే నేలకొరిగిపోయాడు. మరల గంట సేపటికిగాని కోలుకోలేదు. కోలుకున్నాక తన దురదృష్టాన్ని తిట్టుకున్నాడు. తన పూర్వజన్మ పాప ఫలమంటూ విచారించాడు. వేల రూపాయలు పోసి తెచ్చిన గసగసాలు చూసి కన్నీరు కార్చాడు.

ఫోర్‌మాన్ గంగిరెడ్డిని ఓదార్చి "ప్రైవేటు వ్యక్తుల దగ్గర తెస్తే ఇట్లే అవుతుంది. ఆలస్యమైనా ప్రభుత్వ గ్రెయినేజీల్లోనే తేవడం మంచిది. ప్రొద్దున్నే ఆఫీసుకు రండి ఎట్లాగో గ్రుడ్లు సర్ది ఇస్తాను" అని చెప్పి వెళ్లిపోయాడు.

గంగిరెడ్డికి ఇన్నేళ్లకు సేద్యంపై చిరాకొచ్చేసింది. 'అప్పుల్లోను అవస్తల్లోను ముంచే సుడిగుండం లాంటి సేద్యాని కన్న అడుక్కుతినడమే ఎంతో మేలు. దొరికిన కబళం తిని నిశ్చింతగా ఏ చెట్టు కిందో నిద్రపోవచ్చు' అనే ఆవేశంతో కొడవలి తీసుకొని తోట దగ్గరి కెళ్లాడు కసిదీర నరికేద్దామని.

దారిలోనే సగం ఆవేశం తగ్గిపోయింది. పచ్చగా పెరిగి నిండు ముత్తయిదువుల్లా అగుపించే తోటను చూశాక మిగిలిన ఆవేశమూ తగ్గిపోయి కరిగిపోయాడు. 'రైతులంతా సేద్యంపై తిరగబడితే ఈ దేశమేం కావాల! ఎవరు చేసే పని వారు చేస్తే కదా పుట్టిందానికి జన్మసార్థక మయ్యేది' అనుకున్నాడు.

ఓడిన కొద్దీ జూదగాడు ఆటకు, తాగినకొద్దీ తాగుబోతు మద్యానికి అలవాటుపడినట్లే - మట్టిగరచి, మట్టి కన్న హీనమైన స్థితికి వచ్చినా కూడా రైతు సేద్యాన్ని మానేరకం కాదనే దానికి దృష్టాంతగానే చివరగా మిగిలిన కూతురి మెడలో తాళి బొట్టు చైను తీసుకొని టౌనుకు బయల్దేరాడు.

చైను కుదువబెట్టి గ్రెనేజీలో గ్రుడ్లు తెచ్చాడు.

తెచ్చిన మూడ్రోజులకే తెల్లని గ్రుడ్లు నల్లబడి చీమల్లాంటి పురుగులు బయటికొచ్చాయి. పూజలు చేసి చాకీ కట్టారు.

రోజు కో రంగు మారుతూ పురుగులు బాగా పెరగసాగాయి. బండ్లతో తోలినా ఆకు అనడం లేదు. ఇంట్లో ఏ గదిలో చూసినా పురుగులు నిండిన వెదురు తట్టలే. ఇంటివారు చాలక కూలీలను పెట్టి ఆకు తరిగేస్తుంటే ఓంగోలు గిత్తల్లా కరకరా ఆకు నములుతున్న పురుగులు పట్టు చీర కట్టుకున్న ధనలక్ష్మి ఇంట్లో గరగరా తిరుగుచున్నట్లుంది. పట్టుగూళ్ల ధర లౌక పక్క పెరుగుతుంటే గంగిరెడ్డికి పట్టపగ్గాల్లేవు.

పురుగుల పయస్సు మూడు వారా లయ్యింది.

ఇకబంగారం రంగు తిరిగి గూళ్లు అల్లడమే మిగిలింది. చంద్రికలన్నీ సిద్ధం చేశారు. శాంపల్ పురుగులు వచ్చాయేమో అని మూతులు పైకెత్తి అటు ఇటు తిప్పే పురుగుల కోసం అందరూ ఆత్రంగా వెదకసాగారు.

శాంపిల్ రాలేదు గాని పురుగులన్నీ తెలుపు రంగు తిరిగి తట్టల అంచుల కెగబాకి తలలు వేలాడేశాయి. చూస్తూండగానే నలుపు తిరిగి చచ్చిపోతూ కుళ్లిన శవాల్లా కంపుకొట్టసాగాయి.

అప్పుడే పొలం నుండి గంపెడాశతో వచ్చిన గంగిరెడ్డి చచ్చి వేలాల బడుతున్న పురుగులను చూసి విరిగిన చెరుగ్గడలా కుప్పకూలిపోయాడు.

భార్యా బిడ్డ లాత్రంగా అతని చుట్టూ చేరి చేసిన ఉపచారాలేవీ ఫలించలేదు. అతని ఊపిరి అనంత వాయువుల్లో కలిసిపోయింది.

ఇప్పుడు - అప్పులు కాదు గదా కనీసం చెప్పులకు మేకులు కూడా కొట్టుకోలేక తండ్రి మునిగిపోయిన సుడిగుండమే చదువుకున్న రామిరెడ్డిని వారసత్వంలా ఆహ్వానిస్తోంది.

